**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట ఆదివారం 27 జులై 2025 పేజీలు : 10 వేల : 5.00


## తెలంగాణ, ఏపీలకు సుప్రీంకోర్టులో చుక్కెదురు



న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

## జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ ఉద్బోధ



హైదరాబాద్ : నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి గారు పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు ప్రమాణస్వీకారం



పనాజీ: మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు .. ఇవాళ గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. పీఎస్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే .. ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో పాటు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ ఉదయం 11.30 నిమిషాలకు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. అశోక్ గజపతి రాజు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. రాజకీయవేత్తగా ఆయనకు వివాదరహితుడిగా పేరుంది. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు. 2014లో విజయనగరం ఎంపీగా గెలుపొందారు. మోదీ క్యాబినెట్‌లో విమానయానశాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. మహారాజా అలక్‌నారాయణ విద్యాసంస్థలను అశోక్ గజపతి రాజు నిర్వహిస్తున్నారు. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా అశోక్ గజపతి రాజు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను ఆయన చేపట్టారు

## కూలిపోయిన స్కూల్ భవనం

### సంఘటన ఏడుగుకి చేరిన మృతుల సంఖ్య



రాజస్థాన్ లోని ఝలావాడ్ జిల్లాలో పిప్లోడి గ్రామంలో పాఠశాల పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఏడుగురు విద్యార్థులు చనిపోయారు. విద్యార్థులు 7.45 గం.లకు ప్రార్థన చేయడానికి సిద్ధవుతున్న సమయంలో 6,7 తరగతులపై ఉన్న పైకప్పు కూలిపోయింది. 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాల కింద 35 మంది చిన్నారులు చిక్కుకుపోయారు. దీంతో ఉపాధ్యాయులు, స్థానికులు జాగ్రత్తపడి చిక్కుకుపోయిన విద్యార్థులను బయటకు తీశారు. వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయాయి. 9 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని పోలీసులు ఐసియు లో ఉన్నారని చెప్పారు. శిథిలావస్థలో పాఠశాల భవనం ఉందని చాలాసార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికులు విమర్శించారు. విద్యార్థులు చనిపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురైయ్యారు. పాఠశాలల విషయంలో ఇకనైనా ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ ఫుడ్ తీసుకుంటే ఎన్నో హెల్త్ బెన్ ఫిట్స్



మీరు ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో సరైన ఆహార పదార్థాలను తీసుకుంటే, ఇది మీ రోజును ప్రారంభంలో ఉత్సాహంగా ఉంచడమే కాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వాటిని రాత్రిపూట నానబెట్టడం వల్ల జీర్ణక్రియ మరియు పోషకాలను గ్రహించడంలో సహాయపడే ఎంజైమ్‌లను విడుదల చేయడంలో సహాయపడుతుంది. గ్రీక్ పెరుగులో అధిక మొత్తంలో ప్రోటీన్ మరియు ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగు ఆరోగ్యం మరియు జీర్ణక్రియకు సహాయపడతాయి. అదనపు రుచి కోసం, పండ్లు లేదా తేనెతో కలపండి. చియా గింజలు పోషకాహార పవర్‌హౌస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు, ఫైబర్, ప్రొటీన్‌లు సమృద్ధిగా ఉంటాయి. నీటిలో నానబెట్టినప్పుడు, అవి జీర్ణక్రియకు సహాయపడే జెల్ లాంటి స్థిరత్వాన్ని ఏర్పరుస్తాయి. బొప్పాయిలో పపైన్ వంటి ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. బొప్పాయి పండును ఖాళీ కడుపుతో తినడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. బచ్చలికూరలో ఐరన్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల పోషకాల శోషణను పెంచడంలో సహాయపడుతుంది. మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రసాన్ని కొద్ది మొత్తంలో తాగడం వల్ల మంటను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## తప్పు చేశా.. సరి చేసుకుంటా...



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకుండా తప్పు చేశానని, ఇప్పుడు సవరించుకుంటానని ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం ఏఐసిసి ఒబిసి మోర్చా నిర్వహించిన 'భాగిదారి న్యాయ సమ్మేళన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రా హుల్ గాంధీ ప్రసంగిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒబిసిల సమస్యలను లోతుగా అధ్యయనం చేయలేకపోయానని ఆవేదన చెందారు. ఒబిసిల హక్కులను సంపూర్ణంగా ర క్షించలేకపోయామని ఆయన తెలిపారు. ఒబిసిల చరిత్ర, సమస్యలను తాను కొద్దిగా ముందుగానే తెలుసుకుని ఉంటే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడినని అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదని, ముమ్మాటికీ తన తప్పేనని అన్నారు. కాబట్టి ఇప్పుడు ఆ తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకుని రావాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణనతో పాటు కులగణన చేసినప్పుడే ఎక్స్‌రే, స్కానింగ్ నివేదిక వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శమని ఆయన చెబుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణలో ఉందని అన్నారు. తెలంగాణలో ఒబిసి, ఎస్సి, ఎస్టిల డేటా ఉందని, సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమని ఆయన వివరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదన్నారు. అది తన శపథం అని ఆయన చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థం అందరికీ రావాలని, కొందరికి తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే సమస్య అని ఆయన తెలిపారు. దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని అన్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడ ఉంది? ఎవరు రాశారు? అని ఆయన ప్రశ్నించారు. ఒబిసిల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఒబిసి చరిత్రను ఆర్ఎస్ఎస్, బిజెపి అణచి వేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఒబిసిలు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్ ఇండియాలో ఒబిసిలకు ప్రాధాన్యత లేదన్నారు. అదాని ఒబిసినా, మీడియా రంగంలో ఒబిసిలకు స్థానం ఎక్కడ ఉంది? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు చాలా మెరుగు అవుతాయని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు ఇంగ్లీషును వ్యతిరేకించడం అవివేకమవుతుందని ఆయన విమర్శించారు. ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లీషు కూడా ముఖ్యమేనని ఆయన తెలిపారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

## మా సమస్యను పట్టించుకునే పాలకులే లేరా..



**-విందులు వినోదాలు మాని మా బడికి రండి...**
**-పుగట్ నగర్ విద్యార్థుల వేడుకోలు....**

**జహీరాబాద్, జులై 25 (మన వార్త):** మా సమస్యలు పట్టించుకునే నాయకులు, అధికారులు లేరా అని ప్రశ్నిస్తూ, విందులు, వినోదాలు మాని ఒకసారి మా పాఠశాలకు రావాలని పేద విద్యార్థులు పాలకులను వేడుకుంటున్నారు. దశాబ్దాలుగా సమస్యల ఎదుర్కొంటున్న మా సమస్యను పరిష్కరించే ప్రజా ప్రతినిధులు, అధికారులు కానరావడం లేదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తల్లితండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కేంద్రం పుగట్ నగర్ కాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాలలో చదివే పిల్లలంతా నిరుపేద మైనార్టీ విద్యార్థులే. పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే పాఠశాలకు వెళ్ళడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నరక యాతన పడుతున్నారు. పాఠశాలకు ఏ దిక్కు నుండి వెళ్ళాలన్నా రోడ్డు లేదు. వర్షం చినుకు పడిందంటే ఆ ప్రాంతం మొత్తం చిత్తడే. అడుగు తీసి అడుగు పెడితే జారిపడి ఒళ్ళంతా బురదగా మరే ప్రమాదం. ప్రతి సంవత్సరం నాలుగు నెలలు ఈ తిప్పలు తప్పడం లేదు. పాఠశాలకు రోడ్డు వేసి తమ పిల్లల విద్యాభ్యాసానికి తోడ్పడాలని గత దశాబ్ద కాలం నుండి ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆ కాలని ప్రజలు మొరపెట్టుకున్నారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని చూసైనా పాలకులకు కనికరం రావడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పాఠశాలకు రోడ్డు వేసి పేద విద్యార్థుల చదువుకు తోడ్పడాలని కాలని ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులుహాకోరుతున్నారు.

## కేటీఆర్హా అడ్డగోలు ప్రేలాపనలు మానుకోవాలి...




**-అసెంబ్లీ సీఎల్పీ మీడియా సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు. ..**
**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కేటీఆర్హా అడ్డగోలుగా ప్రేలాపనలు చేస్తున్నాడని అసెంబ్లీ సీఎల్పీ మీడియా సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య , మంత్రులు , నాయకులు , ఐఎఎస్ లు , పోలీసులు ఎవర్ని వదలకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడన్నారు.హాముఖ్య మంత్రి పైన సభ్యత , సంస్కారం లేకుండా కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు.పోలీసులు వెధవలు , పశువులా.. మనుషులా..? అన్నం తింటున్నారా..లేక గడ్డి తింటున్నారా..? అని కేటీఆర్ దూషించాడం సరికాదు. కేటీఆర్ తీరు తెలంగాణ ప్రజలు తలవంచుకునేలా ఉంది. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు పనిచేసింది ఇదే పోలీసులు అన్న విషయాన్ని మరిచిపోతున్నారు. తమ హయాంలో పోలీసులు , అధికారులను మెచ్చుకున్న కేటీఆర్ ఇప్పుడు దూషిస్తున్నాడమేమిటని ప్రశ్నించారు. అసెంబ్లీలో చిత్తుగా ఓడిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీరో చేశారు..అయినా అహంకారం తగ్గలేదన్నారు. అవి నీతి డబ్బుతో కేటీఆర్ కు అహంకారం పెరిగిపోయింది. ఇలాంటి అవినీతి డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడు.కేటీఆర్ తన తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెపుతారు. కుటుంబ గొడవలతో కేటీఆర్హాఅసహనంలోహాఉన్నాడు.ఒక వైపు చెల్లె , మరో వైపు బావహా కేటీఆర్ ను చికాకుపెడుతున్నారు.హాస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలనుహామభ్య పెట్టడానికి సీఎం పైన కేటీఆర్హాఅనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సాగిపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల , రేషన్ కార్డు లాంటిహా కార్యక్రమాలతో కేటీఆర్హాకు భయం పట్టుకుంది. స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ గెలుచు కుంటుందన్నారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్ పైన కేటీఆర్ అనవసరంగా విమర్శలు చేస్తున్నాడు. కాంట్రాక్టర్లు అన్ని పార్టీలో ఉన్నారు. ఎవరు ఎక్కువ బిడ్ దాఖలు చేస్తే వాళ్లకే టెండర్ వస్తుంది. ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్ నిబంధనల ప్రకారం ఇచ్చాం. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కలెక్టర్లతో ని కాళ్లు మొక్కించుకున్నాడు. గద్దర్ లాంటి వారిని ప్రగతి భవన్ గేట్ దగ్గర నిలబెట్టిన ఘనత కెసిఆర్ కుటుంబానికే దక్కిందన్నారు.

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు...



**-08685-293312 నెంబర్ కు సమాచారం అందించాలి...**
**-సమస్యలు ఉంటే తక్షణమే అధికారులు స్పందించాలి...**
**-నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు , ఇళ్లకు నష్టం , రహదారులు ధ్వంసం , చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు చేయాలని కంట్రోల్ రూమ్ నెంబర్ నం. “08685-293312” సమాచారం అందించాలని , సిబ్బంది 24/7 కలెక్టరేట్లో అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి , సమస్యలు ఉంటే తక్షణమే తెలియ జేయాలని , అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రజలు సహకరించాలనిహాకోరారు.

## జాతీయ ఓబీసీ మహా సభను విజయవంతం చేయాలి....



**-చలో “గోవా” గోడపత్రికలను ఆవిష్కరించి ప్రభుత్వ విప్...**
**-ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆగస్టు 7న గోవాలో జరగబోయే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహా సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఓబీసీలకు పిలుపునిచ్చారని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల న్యూ వివేరా హోటల్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య చేతులమీదుగా “చలో గోవా” గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు , జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సాంబేష్ , భువనగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సాబన్కార్ వెంకటేష్ , వలిగొండ మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి , యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక్ చారి , బీబీనగర్ మండల నాయకులు ధర్న బోయిన మైపాల్ , బీసి కుల సంఘాల ముఖ్య నాయకులు , ఎరుకల హెమెందర్ గౌడ్ , గుండ్లపల్లి భరత్ గౌడ్ , బందరపు భిక్షపతి గౌడ్ , ముక్కెర్ల మల్లేష్ యాదవ్ , ఎనగండ్ల సుధాకర్తదితర బీసీ కుల సంఘాల నాయకులుహాపాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...



**-ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి...**
**-నిర్మాణంలో సస్తమైన ప్రగతి కనిపించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలి...**
**-మండల అధికారాలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టుల పై అవగాహన పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శని వారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్పాఠశాలలో టీచర్ల రిజిస్టర్ పరిశీలించి మొత్తం ఎంతమంది అని అడిగి తెలుసుకొని ఎంత మంది గైర్హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎవ్వరు గైర్హాజరు కాకుండా విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్త అడ్మిషన్స్ ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పై తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తు పై నమ్మకం పెరిగిందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..లేదా..అని అడిగి తెలుసుకుని మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి రుచికరంగా ఉంటున్నాయా..అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించు కుంటూ మంచిగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఒకవేళ నిర్మాణ పనులకు డబ్బు లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో , మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. వర్షాకాలం మొదలవుతున్నందున నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసుకుని మంచి రోజులు చూసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. గ్రామంలో లబ్ధిదారులకు ఇసుక , మట్టి తదితర అవసరమైనవి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సస్తమైన ప్రగతి కనిపించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొనడంహాజరిగింది.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-విధులకు హాజరు కాని వారిపై కలెక్టర్ ఆగ్రహం...**
**-డాక్టర్లు అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి...**
**-వైద్య సేవలో తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవు...**
**-సీనియర్ అసిస్టెంట్..ల్యాబ్ టెక్నీషన్ లకు షోకాజ్ నోటీసు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆస్పత్రులు , ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు , సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హను మంతరావు హెచ్చరించారు. శనివారం రోజు యాదగిరిగుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బంది రిజిస్టర్ ని పరిశీలించి అందరూ వస్తున్నారా..లేదా ఎంతమంది ఫీల్డ్ లో ఉన్నారని ఆరా తీశారు. విధులకు హాజరు కాని వారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజా వంశీ దీపక్ “సీనియర్ అసిస్టెంట్” , సుగుణ రాజు “ల్యాబ్ టెక్నీషన్” లకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. సెలవులో వెళ్లిన వారి సెలవు చిట్టి తప్పక ఉండాలన్నారు. హాజరు రిజిస్టర్ క్రమశిక్షణ పద్ధతిగా పాటించాలన్నారు. ఈ రోజు ఓ.పి ఎంతమంది వచ్చారని సంబంధిత డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి అన్ని రకాల మందులు అందబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వానాకాలం సీజన్ సందర్భంగా డాక్టర్ లు అందరూ అందుబాటులో ఉండాలని తెలిపారు. తదుపరి ఆసుపత్రికి వచ్చిన పేషంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ ఏమైంది అని తెలుసుకొని ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఉన్నాయని పరీక్షలు చేసి జబ్బు నయమయ్యేందుకు డాక్టర్ మందులు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య సిబ్బందిహాపాల్గొన్నారు.

## కనపడుట లేదని పిర్యాదు



**జహీరాబాద్, జులై 26 (మన వార్త):** గత మూడు రోజులుగా తన తండ్రి కనపడుట లేదని వచ్చిన ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం ఝూరాసంఘం మండలం పొట్టి పల్లి గ్రామ నివాసి ముంగి రాములు (75) తండ్రి ముంగి సిద్దప్ప ఈ నెల 23 సాయంత్రం ఇంటి నుండి బయటకు పోయి తిరిగి రాలేదని, అతని కుమారుడు ముంగి నర్సింలు గ్రామీణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. కనపడకుండా పోయిన వ్యక్తి తెల్లని రుమాలు, నిండు బనియన్, దోతీ ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసినవారు 8712661847, 8712656764, 8712656731 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలనిహాఎస్ఐహాకోరారు.

## పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి వసంతోత్సవ సేవ...



**-అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం...**
**-నాయననందకరంగా శ్రీవారికి వుష్ప మాలలతో తోమాల సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రావణమాసం తొలి శనివారం కావడంతో ఆలయ అర్చకులు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళ వాయిద్యాల నడుమ సుగంధ భరిమితమైన పుష్పమాలలతో పోమాల సేవలను నిర్వహించారు. అనంతరం శ్రీ అష్టలక్ష్మి మండపం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే పంచామృతములు పసుపు , సుగంధ , ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్య అర్చనలు పూర్తయిన తర్వాత నవ కలశ పూర్వకె పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు స్వామివారికి కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు శ్రీవారికి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని వందలాది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ , దీప కాంతుల నడుమ ఉయ్యాల సేవను ఆలయ అర్చకులు నిర్వహించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలుహాతెలిపారు.


# తూప్రాన్ లో రేషన్ కార్డుల పంపిణీ



**-ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన కలెక్టర్ రాహుల్ రాజ్...**


**తూప్రాన్ జులై 26(మన వార్త ప్రతినిధి పి. ఆంజనేయులు గౌడ్)**
రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ యాదవ రెడ్డితో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 9900 కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే చేర్పులు, మార్పుల ద్వారా మరో 34 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు అందనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని, అలాగే సన్న బియ్యం లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరు తెన్నులను క్షుణ్ణంగా వివరించారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో సతీష్ .నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రవీందర్ గుప్తా, ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ ఇంచార్జ్ చైర్మన్ నందాల శ్రీనివాస్, తదితరులుహాపాల్గొన్నారు

## రైలు ప్రమాదంలో సిఆర్ పి మృతి



**జహీరాబాద్, జులై 26 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం గడి మహల్లా ఉర్దూ మీడియం పాఠశాలకు సి ఆర్ పి గా విధులు నిర్వహిస్తున్న రవి రైలు ప్రమాదంలో మృతి చెందారు. జహీరాబాద్ పట్టణం బాగారెడ్డి పల్లి కాలనీకి చెందిన రవి మండల రిసోర్స్ సెంటర్ ద్వారా గడి పాఠశాలకు సి ఆర్ పి గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం భువనగిరి వద్ద రైలు ప్రమాదానికి గురై మరణించినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సిహాఉంది

## తూప్రాన్ లో రైతు ఆగ్రోస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**-కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి..**
**- కలెక్టర్ రాహుల్ రాజ్..**

తూప్రాన్ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ షాపులలో స్టాక్ రిజిస్టర్ లను చెక్ చేశారు. యూరియా విషయంలో షాపు యజమానులు రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ అమ్మిన,ఇతర మందులు కొంటేనే యూరియా ఇస్తామనే షరతులను రైతులకు విధించినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే షాప్ నిర్వాహకులపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట ఆర్టీవో జయచంద్ర రెడ్డి, ఏ డి ఏ సురేఖ, సీఐ రంగ కృష్ణ గౌడ్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై శివానందముహాలుహాఉన్నారు

## అల్వాల్ జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాల మాఫియా అధికారుల మౌన సమ్మతి...



**మల్కాజ్గిరి జిల్లా జూలై 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని అల్వాల్ జీహెచ్ఎంసీ పరిధి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడకపోవడం క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. గతంలో ఒక కారణం, ఇప్పుడు మరో కారణం అంటూ ఏదో ఒకటిగా ఆగిన నిర్మాణాలు కూడా తాజాగా అధికారుల అండదండలతో యథేచ్ఛగా మళ్ళీ మొదలయ్యాయి. ఎలాంటి ఆటంకం లేకుండా అంతస్థుల మీద అంతస్థులు కడుతున్న నిర్మాణదారుల ధైర్యానికి కారణంటౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు అప్రత్యక్షంగా కల్పిస్తున్న మద్దతేనని వాస్తవాలు చెబుతున్నాయి.అనుమతి ఉందా..? అవసరం లేదన్న ధైర్యమే..!ఒక భవన నిర్మించాలంటే ద్వారా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ అల్వాల్ పరిధిలోని అనేక భవనాలకు అనుమతులు లేకపోయినా, లేదా కేవలం పర్మిషన్ ఉన్నా, అడ్డంకులు లేకుండా స్థాయికి పైకెత్తుతున్నాయి. అనుమతులు పొందిన కొద్దిమందిని మినహాయిస్తే, మిగిలిన చాలామంది సాంకేతికంగా చట్టవిరుద్ధంగా నిర్మాణాలు సాగిస్తున్నారు.అక్రమ నిర్మాణాల వలన కాలనీలలో నీటి మూడ్చింపు, ట్రాఫిక్ ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలు, భద్రతా లోపాలు తలెత్తడం ఖాయం. ఇప్పుడు అదుపు చేయకపోతే, రేపటి నగర జీవనశైలి, మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. అల్వాల్ పరిధిలోని ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను ఈ విషయంలో మేల్కొనేలా చర్యలు తీసుకోవాలనిహాకోరుతున్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టేలా అధికారులు ప్రోత్సహించాలి....



**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టని వారు త్వరగా ప్రారంభించేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం రోజు వలిగొండ మండలము గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన డేటా ఎంట్రీల పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ఇంకా మొదలు పెట్టని వారు త్వరగా బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు జమవుతాయని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారుల దగ్గర డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంటి నిర్మాణ పనులకు అవసరమైన మెటీరియల్ తక్కువ ధరకు ఇచ్చేందుకు ప్రతి మండలంలో షాపుల యాజమాన్యులు , మేస్త్రీలు తక్కువ ధరకు ఇల్లు కట్టేందుకు మండలాల్లో కమిటీలు వేశామని లబ్ధిదారులకు తెలియజేసి ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. తదుపరి ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాగిన్ లో ఆన్లైన్ డేటా ఎంట్రీ చేస్తున్నారా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా ఆన్లైన్ ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి , పంచాయతీ సెక్రెటరీ నాగరాజు సిబ్బందిహాపాల్గొన్నారు.

## ఓ ఎస్ డి గోపతి నరేందర్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ సందర్శన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26 (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం జిల్లా ఓఎస్డీ గోపతి నరేందర్ శనివారంసుజాతనగర్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు ఓ ఎస్ డి గోపతి నరేందర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ సెక్యూరిటీ విధానంను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు నక్సలైట్ల విధివిధానాలపై అవగాహన కలిగి ఉండి సమాచారం సేకరించాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు రాబోవు ఎలక్షన్లకు సంబంధించి గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్.వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ ఎం.రమాదేవి, సిబ్బందిహాపాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాలలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నడం జరిగింది. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అలాగే రాళ్ల జనగాం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన , విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కు ప్రారంభించారు. అనంతరం జంగంపల్లి గ్రామంలో సిసి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన , మల్లాపూర్ గ్రామంలో సిసిరోడ్డు , కమ్యూనిటిల్ హాల్ , అంగన్వాడి భవనం , సిసి రోడ్లలకు శంకుస్థాపన చేశారు. అటు నుండి నేరుగా సైదాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు , మాసాయి పేట గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , గౌరయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అనంతరం యాదగిరిగుట్ట మండలం సాధువేల్లి గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి , కాచారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు అధికారులు తదితరులుహాపాల్గొన్నారు.

## ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి




**-వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరిక...**
**-గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్...**

**జహీరాబాద్, జులై 26 (మన వార్త):** గత మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ హెచ్చరించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటికి రావద్దని సూచించారు. కాలువల, అధికంగా నీళ్లు పారే డ్రైనేజీల దగ్గరికి చిన్న పిల్లలను వెళ్లనీయ వద్దని తల్లి దండ్రులకు సూచించారు. వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని, నీళ్లు కొద్ది లోతు ఉన్నప్పటికీ ప్రవాహం ధాటికి, ప్రమాదాల బారిన పడతారని ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు గమనించాలన్నారు. వరద నీరు ఎక్కువగా ప్రవహించే రోడ్డు మార్గంలో రాక పోకలు చేయవద్దన్నారు. వర్షం లో గ్రామ చెరువుల దగ్గరికి చేపల వేటకు వెళ్ళ కూడదని, చెరువులో లోతు ను తక్కువ అంచనా వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, మట్టి కోసం తీసిన గుంతల వల్ల ఈ విధంగా జరిగే అవకాశం ఉందన్నారు. వర్ష%శీ% లో ప్రయాణాలు చేసే వారు ఎల్లో కలర్ ఇండికేటర్స్ తో నెమ్మదిగా వెళ్ళాలని, రోడ్డు పై పారుతున్న నీటిలో వాహనం డైరెక్షన్ మారి, రోడ్డు పక్కన గల మట్టి వల్ల స్కిడ్ అయ్యి, రోడ్డు పక్కలకు దూసుకు పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్తు స్తంభాలు తడిగా ఉంటే కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉందని, వాటిని తాక వద్దన్నారు. తీవ్ర వర్షపాతం కారణంగా పాత ఇండ్లు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి ఇళ్లను ఖాళీ చేసి, గ్రామ కార్యదర్శి ద్వారా తాత్కాలిక నివాసం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో మండల ప్రజలు 100 కు డయల్ చేసి, 8712656764, 8712661847 లకు ఫోన్ చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కాశీనాథ్హాకోరారు.

# సంకాపూర్ లో ఈతమొక్కల నాటిన అధికారులు



**నార్సింగి జూలై 26(మన వార్త ప్రతినిధి నరేందర్)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో ఆనంద్ అన్నారు. నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గౌడ కులస్తులచే ఈతవనం మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.మొక్కల సంరక్షణకు గౌడ కులస్తులతో పాటు గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, టి.ఏ స్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు తదితరులుహాపాల్గొన్నారు

# ఆసుపత్రి ఆవరణలో పసిపాప మృతదేహం



**జహీరాబాద్, జులై 26 (మన వార్త):** జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో పసి పాప మృతదేహం లభ్యమైంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో హెూటల్ పక్కన ఓ సంచిలో పాప మృతదేహం గమనించి జహీరాబాద్ పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ వివరాలు సేకరించి విచారణహాచేపట్టారు.

# నానో యూరియా వల్ల రైతులకు లాభం



**-యూరియా వాడకం తగ్గించాలన్న రైతు ఆగ్రోస్ సేవా కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రెడ్డి...**

తూప్రాన్ జులై 26 (మన వార్తా ప్రతినిధి పి. ఆంజనేయులు గౌడ్) ఘన పదార్థంలో లభించే యూరియా ను రైతులు అధిక మొత్తంలో వాడడంతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు ఆగ్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తూప్రాన్ లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల పంటలకు మేలు కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందన్నారు. నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడి పంటలకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. మార్కెట్లోకి ద్రవ రూపంలో వచ్చిన నానో యూరియా, నానో డి ఏ పి ని రైతులు వాడాలని వెంకట్ రెడ్డి సూచించారు. దీంతో మార్కెట్లో యూరియా కొరత అస్సలుహాఉండదన్నారు.

# ఆరోడ్ డివైడర్ తో ప్రమాదాలు-ప్రాణాలకు ముప్పు



**బూర్గంపాడు/ మనవార్త :**

బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర రోడ్ డివైడర్ పలు ప్రమాదాలకు కారణమవుతూ అమాయక వాహనదారుల ప్రాణాలకు పెను ప్రమాదంగా మారుతుంది. డివైడర్ దగ్గర ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేనందున వాహనదారులు గుర్తించలేక నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. డివైడర్ ప్రవేశద్వారం దగ్గర విద్యుత్ పరికరాలతో వెలుగులు నింపాల్సిన అధికారులు, అమాయక వాహనదారుల పాలిట చీకట్లు నింపుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం నుంచి భద్రాచలం, మణుగూరు వెళ్లవలసిన వాహనదారులు నేషనల్ హైవే పై వేగంగా వచ్చే తరుణంలో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేనటువంటి డివైడర్ కారణంగా పలు ప్రమాదాలకు గురవుతున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ ప్రమాద డివైడర్ కు ప్రమాద హెచ్చరికలు తెలిపే బోర్డులను నిర్మించి ప్రమాదాల బారి నుండి వాహనదారులను కాపాడవలసిందిగా స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మరిన్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టాలు జరగవచ్చని రోడ్డు మార్గాలు కారాదు మరణాలుకు మార్గాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వాహనదారులు ఎన్నో మైళ్ళ దూరం ప్రయాణించి భద్రాచలం పుణ్యక్షేత్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మొరంపల్లి బంజరలో ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరటం చాలా బాధాకరంగా ఉందని వాపోతున్నారు. వారు చేరుకోవాల్సిన గమ్యనికి ప్రమాద రూపంలో అడ్డుపడుతున్న డివైడర్ కు మరమ్మత్తులు చేసి ప్రమాదాల నుండి వాహనదారులను కాపాడవలసిందిగా మొరంపల్లి బంజర స్థానికులు మరియు వాహనదారులు అధికారులను ఈ సందర్భంగా వేడుకుంటున్నారు.

## జర్నలిస్ట్ తోకల సురేష్ అంతిమయాత్రలో పాల్గొన్న టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు



**పెబ్బేరు. జూలై 26 (మన వార్త ప్రతినిధి )**శ్రీరంగాపూర్ మండలం పొలిటికల్ పవర్ రిపోర్టర్ గా పనిచేస్తున్నటువంటి తోకల సురేష్ శనివారం రోజు ఉదయం కరెంటు షాక్ తో మరణించడంతో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా కమిటీ నాయకులు, పెబ్బేరు ప్రెస్ క్లబ్, శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. ఆ కుటుంబానికి చేయూతగా ఉండేందుకు రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అండగా ఉంటామనిహాహామీహాఇచ్చారు

# వాటర్ ఫిల్టర్ డొనేట్ చేసిన పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర,జూలై 26(మన వార్త ప్రతినిధి)**వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు శనివారం మధ్యాహ్నం వాటర్ ఫిల్టర్ డొనేట్ చేసినట్లు తెలిపారు. గతంలో చదువుకునే రోజుల్లో కనీసం మంచినీరు తాగడానికి లేని పరిస్థితులను గుర్తుచేసుకొని నేటి విద్యార్థులు ఆరోగ్యకరమైన నీటిని సేవించి,మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే సదుద్దేశంతో వాటర్ ఫిల్టర్ ను అందించినట్లు వెల్లడించారు.ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ గుప్తా సలహా మేరకు స్కూలుకు ఒక మంచి వాటర్ ఫిల్టర్ ను డొనేట్ చేయడం జరిగిందని,విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుందన్నారు.ఈ రోజుల్లో ఎక్కువగా గవర్నమెంట్ పాఠశాలలోనే విద్యను అభ్యసించుచున్న విద్యార్థులు తాము ఉన్నత చదువులు చదివి పాఠశాలలకు మంచి పేరు సమాజానికి ఆదరణ ఇవ్వడానికి అడుగులు ముందుకు వేయాలన్నారు.ఈ కార్య క్రమంలో ఏఎపిసి చైర్మన్ సుధారాణి, జిహెచ్ఎం లక్ష్మీనారాయణ,ఇన్చార్జి హెచ్ఎం రాజు,ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు అలివేలు, శ్రీనివాసులు,హరికృష్ణ,తదితరులుహాపాల్గొన్నారు.

# పంటల రక్షణ కోసం రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**-వ్యవసాయ సహాయ సంచాలకులు రాజు నారాయణ..**

**రామాయంపేట జూలై 26 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ఎక్కువ వర్షాలు కురుస్తున్నందున పొలాల నుండి మురుగునీటిని తొందరగా తీసివేయాలని, మోస్తారుగా వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందులను పిచికారి చేయకూడదని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు, గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయశాఖ ద్వారా రైతులకు వివిధ పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వాతావరణ ఆధారిత సూచనలను రైతులకు తెలియజేశారు, రామాయంపేట మండలంలోని కోమటిపల్లి, శివాయపల్లి, రామాయంపేట, గ్రామాలలో వరి, మొక్కజొన్న, పత్తి, పంటలను ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ సందర్శించి రైతులకు వివిధ సూచనలు సలహాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున తమ పంట పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుందని, మరో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పొలాలలో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు, భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురిగినీరు త్వరగా పోయే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలని ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షసూచన ఉన్న నేపథ్యంలో రైతులు విద్యుత్ స్తంభాలను కానీ విద్యుత్ తీగల కానీ ముట్టుకోవద్దని వాటిని చూసుకుంటూ పొలాలలో తిరగాలని ఆయన అన్నారు స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెట్ల కింద నిలబడకూడదని పశువులు మేకలు, గొర్రెలను చెట్ల కింద ఉంచరాదని ఆయన రైతులకు సూచించారు వర్షాలు ఎక్కువగా కురిసే నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు, వరి పంటలో నీటిముంపుకు గురి అయిన మడులను వాటి నుండి వెంటనే మురుగునీరు తీసివేయాలని వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు వేసుకోవడానికి ప్రాణానికి చేసుకోవాలని ఆయన అన్నారు, ఆరుతడి పంటలో వర్షాలు కురవడం ఆగిన తర్వాత అంతర కృషి చేయడం ద్వారా కలుపు నివారణతో పాటు అధికత ఏమని తొలగించుకునే అవకాశం ఉంటుందని ఆయన రైతులకుహాసూచించారు.

# ఖాతాల్లో జమ కాని గ్యాస్ సబ్సిడీ..?




**-కొన్ని నెలల నుంచి లబ్ధిదారుల ఎదురుచూపులు..**

**-బ్యాంకుల వద్దకు వెళ్లి లబ్ధిదారుల ఆరా..?**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మూడు , నాలుగు మాసాలుగా వంట గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. గ్యాస్ డెలివరీ అయిన తర్వాత వారం , పది రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పథకం ఆరంభమైన తర్వాత కొద్ది రోజుల వరకు సబ్సిడీ సొమ్ము జమ అయినప్పటికీ మూడు , నాలుగు మాసాల నుంచి జమ కావడం లేదని చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు , బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తమ ఖాతాలను చెక్ చేసుకుంటున్నారు. సబ్సిడీ సొమ్ము జమ కాలేదని చెప్పడంతో నిరాశతో వెను తిరుగుతున్నారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు , ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం , మహిళా సంఘాల సభ్యులకు నెల నెలా 2,500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం , 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకం ఉంది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆరంభించారు. అలాగే 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో గ్యాస్ సబ్సిడీ కోసం 2,01,996 కుటుంబాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది మార్చిలో 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకాన్ని ఆరంభించారు. కొన్ని రోజుల పాటు సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ , మూడు , నాలుగు నెలల నుంచి సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని చెబుతున్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర 915 రూపాయలు ఉండగా , లబ్ధిదారులు ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 40.71 రూపాయల వరకు సబ్సిడీ జమ చేస్తుండగా , రాష్ట్ర ప్రభుత్వం 374 రూపాయల సబ్సిడీ జమ చేయాల్సి ఉంది. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సబ్సిడీ గ్యాస్ పథకం వర్తించడం లేదు. ఆన్‌లైన్‌లో సక్రమంగా పేర్లు నమోదు చేయక , ఇతరత్రా ఇబ్బందులు , ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వక పోవడం వల్ల వారికి పథకం వర్తించడం లేదు. ప్రభుత్వం స్పందించి సబ్సిడీ సొమ్మును విడుదల చేసి , పథకం వర్తించని వారికి దరఖాస్తు చేసుకునేందుకు , దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. సబ్సిడీ విషయమై యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధులు వివరణ కోరగా గ్యాస్ సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతున్నదని స్థానిక శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంతవరకు ఎంత మందికి జమ అవుతుందనే విషయం తెలియడం లేదు. సబ్సిడీ పడని విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుక వెళ్తామని ప్రతినిధులు ప్రజాసంఘ నాయకులుహాపేర్కొన్నారు.

## ఈనెల 28వ ,తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాను విజయవంతం చేయండి



**-మధ్యాహ్న భోజన కార్మికులకు కనీన వేతనం 10000 రూపాయలు అమలు చేయాలి, జిల్లా సిఐటియు పిలుపు..**

**వేములవాడ , జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 28వ తేదీన జిల్లాలో పనిచేస్తున్నటువంటి అన్ని మండలాల్లో ఉన్నటువంటి గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని 28వ తేదీన విజయవంతం చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు సిఐటియు పక్షాన పిలుపునివ్వడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10 వేల రూపాయలు అమలు చేస్తామని చెప్పి మాట ఇచ్చి, అలాగే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, మరియు కోడిగుడ్ల బిల్లులు 10 నెలల నుంచి రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . అందులో భాగంగా ప్రభుత్వం మీద నిరసన వ్యక్తం చేయడంలో భాగంగా ఈ నెల 28వ తేదీన కలెక్టర్ కార్యాలయం పిలుపు ఇవ్వడం జరుగుతుంది, కాబట్టి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యన భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మరి సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మరియు మధ్యాహ్న భోజన కార్మికులుహాపాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రిని డీలర్లు నిర్ణిత ధరలకే విక్రయించాలి



**తహశీల్దార్ మాలతిచిన్న శంకరంపేట జూలై 26 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో దావెూదర్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ధరలను నియంత్రించడానికి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి స్థానికతహసిల్దార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సిమెంటు, స్టీలు కంకర, డీలర్ల తో పాటు తాపీ మేస్త్రీలతో సమావేశాన్ని నిర్వహించారు, తాపీ మేస్త్రీలకు నిర్మాణ సామాగ్రి డీలర్లకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్, లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన సామాగ్రి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందుకే ధరల నియంత్రణకు మండల స్థాయి ధరల నియంత్ర కమిటీ నియమించడం జరిగిందని వారు తెలిపారు, ఇల్ల నిర్మాణ సామాగ్రి డీలర్లు నిర్ణిత ధరలకే విక్రయించాలని మేస్త్రిలు ఎక్కువ కూలి తీసుకువద్దని అన్నారు, ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు మేస్త్రీలు ప్రభుత్వం తరపున అందే నిర్మాణ వ్యయం 5 లక్షల తోనే జరిగేలా చూడాలని వృధా ఖర్చు చేసి నిర్మాణ వ్యయం పెరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునేది పేదలే కాబట్టి పేదలకు అనుగుణంగా నిర్ణీత ధరలకే సామాగ్రిని విక్రయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, హౌసింగ్ ఏఈ లోకేష్, తదితరులుహాపాల్గొన్నారు

## వేములవాడ పట్టణం లో స్కై స్కూల్ లో కార్గిల్ విజయ దివాస్, సైనికుల సేవలు చిరస్మరణీయం




**వేములవాడ , జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
దేశ సరిహద్దులు దాటిన శత్రు సైన్యాన్ని మట్టుపెట్టి యావత్ భారతావనికి భద్రత కల్పించిన వీర సైనికుల సేవలు చిరస్మరణీయమని విద్యార్థులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వేములవాడ పట్టణం సాయినగర్ లోని స్కై స్కూల్లో కార్గిల్ విజయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్గిల్ యుద్ధం అందులో భారత దేశ సైనికులు సాధించిన విజయాన్ని వివరించారు. 1999లో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి చేసిన కుట్రను తిప్పికొట్టేందుకు భారత సైన్యం దాదాపు 60 రోజులు వీర పోరాటం చేసిందని, విద్యార్థులకు వివరించారు. ఇందులో దాదాపు 4,000 మంది పాకిస్తాన్ సైనికులు మట్టి పెట్టిన భారత సైన్యం కొంత మంది సైనికులను కోల్పోయినప్పటికీ జూలై 26న పాకిస్తాన్ పై విజయం సాధించింది. దీనిని అప్పటి ప్రధాని వాజ్ పేయి అధికారికంగా వెల్లడించడంతో ప్రతి ఏడాది జులై 26ను కార్గిల్ విద్యార్థి దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. భారత వీర పోరాటాన్ని జిల్లాలోని ప్రజలకు విద్యార్థులు తెలియపరిచేందుకు, సిరిసిల్లలోని కార్గిల్ లేక్ వద్ద యుద్ధ ఏర్పాటు చేశారని దీనిని సందర్శించి దేశంలో సైనికులు చేస్తున్న విరోచిత పోరాటాలను తెలుసుకొని దేశం కోసం పౌరులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జమున, ఉపాధ్యాయులు మమత, స్రవంతి, అర్చన, దీపిక, అంజలి, శ్రీహేమకళ, చంద్రకళ విద్యార్థులుహాపాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం లో ఘనంగా శ్రావణమాసం పూజలు



**గజ్వేల్ జూలై 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో శనివారం శ్రావణ మాసం పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బొగ్గుల సురేష్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని,గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసంలో ప్రతి రోజు ఉదయం దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు గజ్వేల్ ప్రముఖులు గోలి మమత సంతోష్, రాజిరెడ్డి భానుప్రియ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని,శ్రావణమాసం పూజల్లో పాల్గొనే వారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, నారాయణ రెడ్డి,గంగిశెట్టి వెంకటేశం, కైలాస ప్రశాంత్, చాపత్త శ్రీనివాస్, ఉప్పల చంద్ర శేఖర్,ఆంజనేయులు, గందె సంతోష్, తదితరులుహాపాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ జూలై 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ శనివారం 5 వ సంవత్సరం 26 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ గోలి సంతోష్,లయన్ పరమేశ్వర చారి,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని ఈ రోజు ఆర్యవైశ్య నాయకులు లయన్ తాటి రాములు ధనలక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ తాటి అఖిల్ పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు, పులిహోర పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ కుమార స్వామి,లయన్ నేతి శ్రీనివాస్ ,లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ జె శ్రీనివాస్, లయన్ శ్రీధర్, లాయర్ శ్రీనివాస్, రాము తదితరులుహాపాల్గొన్నారు

## పూస్తే మట్టెలు అందజేసిన వెంకటేష్ గౌడ్...



**గజ్వేల్ జూలై 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
పేదింటి పెండ్లికి పూస్తే మట్టెలు అందజేసి శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ అండగా నిలిచారు. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన అచయపల్లి మల్లేష్ పద్మ కూతురు మౌనిక వివాహానికి పూస్తే మట్టెలు అందజేసి ఆర్థికగా తోడున్నారు.ఆడబిడ్డలకు పూస్తే మట్టెలు సహాయం చేస్తూ తనకు తోచిన సహాయం చేస్తున్నానని తెలిపారు. దయానియ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాని అదుకోవడానికి చిరు సహాయం అందించామన్నారు. ఇకముందు కూడా వీలైనంత వరకు సహాయం చేస్తానని హావారుహాతెలిపారు.

## జన్మదిన సందర్భంగా గొడుగులు పంపిణీ



**గజ్వేల్ జూలై 26, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ల్యాబ్ టెక్నీషియన్ కారింగుల స్వామి రాజ్యలక్ష్మి సతీమణి జన్మదిన సందర్భంగా శనివారం బాలాజీ న్యూరో హాస్పిటల్ నర్సులకు సిబ్బందిలకు గొడుగులు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా గొడుగులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అనంతరం వారికి కుటుంబానికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దయానంద్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## విశ్వగురు వరల్డ్ రికార్డు వారిచే గేమ్ చేజర్ 2025 సేవా రంగంలో అవార్డు పొందిన లీలా ప్రసాద్




**శేరిలింగంపల్లి జులై 26 (వాన వార్త ప్రతినిధి)**
మియాపూర్ మాతృశ్రీ నగర్ ప్రాంతానికి చెందిన లీలా ప్రసాద్ గత 14 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకి విశ్వ గురువు వరల్డ్ రికార్డ్స్ వారిచే సేవా రంగంలో ఉత్తమ అవార్డు సాధించారు, బాచుపల్లి ఎస్ వి గ్రాండ్స్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు జడ్జి శ్రీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ లీలా ప్రసాద్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో మరియు నగరంలో వివిధ ప్రాంతాలలో వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపులు, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు మరియు వివిధ హాస్పిటల్స్ లలో ఫీజులో రాయితీ సదుపాయాలు కల్పించడం. కరోనా వంటి క్లిష్ట సమయంలో ఆహార పొట్లాలు అందించడం, ప్రముఖ వైద్యులచే ఆన్లైన్ వైద్య సదుపాయాలు కల్పించడం,పేద విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీలలో ఫీజుల్లో రాయితీలు కలిపించడం.ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షా సమయంలో ఎగ్జామ్ కిట్లు అందించడం, అనాధ శరణాలయంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్ అందించడం. ప్రముఖ ఎన్నారై చేతనా ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వెనిగళ్ళ రవికుమార్ గారి సహకారంతో మహిళా సాధికార త కల్పించడం కోసం పేదవారికి వారి స్వయం జీవనోపాధి అనగా వారు స్వయంగా జీవితాలు ల నిలబడటం కోసం కుట్టు మిషన్లు పంపిణీ మరియు గ్రైండర్ల పంపిణీ, తోపుడు బండ్లు జరిగింది.అని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధమని తెలిపారు. తనకి రాజకీయాలు తో సంబంధం లేకుండా సేవ లక్ష్యం సేవ మార్గం అనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహాపాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహలు వీడండి..



**-నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులనిచ్చిన కాశీపతి ...**
**-కుటుంబానికి అభినందన పత్రం అందజేసిన సదాశాయ ఫౌండేషన్ జాతీయ**
**-ప్రధాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి..**

**చిన్న శంకరంపేట జులై 26(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నేత్రదానంపై అపోహలు వీడి, ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన అప్పాలశెట్టి గాండ్ల కాశీపతి ఈ నెల 15న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం వారి నివాసంలో నేత్రదాత సంస్మరణ సభను, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి మృతునికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం, అవయవ, దేహదానం పై అవగాహన కల్పించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా నేత్రదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అనంతరం మృతుని కుమారుడు కోడలు జగన్ వీణ, కూతురు జయశ్రీ, అన్నపూర్ణ, అల్లుడు కూతురు లక్ష్మణ్ భవాని లకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపల్లి నరేష్, కోశాధికారి చోడవరం పరమేశ్వరు, రాష్ట్ర నాయకులు నాగభూషణం, ప్రభులింగం, బాల నాగేశ్వర్, పబ్బ పరమేశ్వర్, సుంకరనేని శంకర్, వనపర్తి రాజలింగం, అధ్యాపకులు, గ్రామస్తులు తదితరులుహాపాల్గొన్నారు.

## జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు మరియు కాలనీలు,కమ్యూనిటీ

# లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



**-బ్యాంకులు,ఎటిఎం ల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి..**
**-సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26( మన వార్త ప్రతినిధి)**
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా బ్యాంకులు, ఏటీఎంల వద్ద సీసి కెమెరాలతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాలనీలు,కమ్యూనిటీలలోకి ప్రవేశించే డెలివరీ బాయ్స్ యొక్క వివరాలను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారిని అనుమతించాలని తెలిపారు.ఇంటి యజమానులు తమ ఇండ్లలో అద్దెకు నివసించే వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించుకొని తమ వద్ద పెట్టుకోవాలని తెలిపారు.దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచకూడదని,అదే విధంగా ఇరుగు పొరుగు వారికి,స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనిహాసూచించారు

## భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన



**-ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి. కొప్పుల రమేష్ మాదిగ..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్ ఏరియాలో గల కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నూతన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నుకోబడిన పసుపులేటి వీరబాబుని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల, ఆధ్వర్యంలో సభ అధ్యక్షులుగా కురిమెళ్ళ శంకర్, భూపతి శ్రీనివాసరావు, కొప్పుల రమేష్, ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం జరిగినది, కొప్పుల రమేష్ మాదిగ,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 10 సంవత్సరాల పాటు నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన బీసీ బిడ్డ అయిన పసుపులేటి వీరబాబుని పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం భద్రాద్రి జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ, సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి పసుపులేటి వీరబాబు ని మల్లెల రామనాథం, మల్లెల ఉషారాణి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు , పితాని సత్యనారాయణ, మునిల,తాండ్ర వెంకటేశ్వర్లు,కోదాడ శ్రీనివాస్, రాజేశ్వరి, కొప్పుల రమేష్,కత్తి బాలకృష్ణ,జక్కుల పాల్గుణ, తదితర బహుజన బీసీ నాయకులు శాలువలు పూలమాల బోకెలతో పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించారు, అనంతరం పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీమతి రేణుక చౌదరి కు ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు ఇచ్చిన ఈ గ్రంథాలే చైర్మన్ పదవిని తూచా తప్పకుండా నిరుద్యోగులందరికీ ఉపయోగపడేలా సేవలు చేస్తానని ముఖ్యంగా బీసీలు చేస్తున్న పోరాటాల మూలంగా బీసీ బిడ్డనైన నాకు ఈ అవకాశం కలిగిందని ఎప్పటికీ మీ రుణం తీర్చుకోలేనిది మీ బీసీ పోరాటాల వల్లే పదవులు వస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరబాబు అభిమానులు వందలాది మంది పాల్గొని విజయవంతంహాచేశారు,

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**చేగుంట జూలై 26 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ రాష్ట్రంలో గత 5 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ముఖ్యంగా తడి చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను, కరెంట్ స్తంబాలను, తాకకూడదన్నారు.నియోజకవర్గ పరిధిలో ప్రజలకు వర్షప్రభావంతో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండలని ఆయన సూచించరు.రాబోయే రెండు మూడు రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు బయటికి పోవద్దని విజ్ఞప్తి చేశారు,చిన్నపిల్లలు చెరువులు, కుంటలు, కాలువలు, వాగుల, వైపు పోనివకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. వాగులు పొంగి పొర్లుతున్న చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ఆయనహొప్రజలనుహొహొకోరారు

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్..**

**ఇల్లంతకుంట, జూలై 26 (మన వార్త ప్రతినిధి):**

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నందున ఇల్లంతకుంట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ,పెంకుటి ఇండ్లలో నివసించే వారు,శిథిలావస్థలో ఉన్న గోడలతో కూడిన పురాతన ఇండ్లలో నివాసం ఉండరాదని,అవి అకస్మాత్తుగా కూలిపోయి ప్రాణ నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పొలాలకు వెళ్లే రైతులు,వాహనదారులు ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు.వర్షానికి రోడ్లు క్షీణించి,నీరు నిల్వ ఉండడం వల్ల ఏర్పడే గుంతలు కనిపించక ప్రమాదాలు జరగవచ్చన్నారు. అందువల్ల నెమ్మదిగా,దృష్టితో ప్రయాణించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే,చెరువులు,కుంటలు,బావులు నిండి ఉండటం వల్ల చిన్నపిల్లలు లేదా ఈత రానివారు వాటి దగ్గరకు వెళ్లరాదని సూచించారు.వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు పశువులను కట్టడం ప్రమాదకరమని,బోర్ల వద్ద తడిచిన స్టార్టర్ బాక్సులను చేతులతో ముట్టుకోవద్దని రైతులకు సూచించారు.నీటి నిల్వల దగ్గర విద్యుత్ స్తంభాలను తాకరాదని,గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.చివరిగా,వర్షాకాలంలో వ్యాప్తి చెందే మలేరియా,డెంగ్యూ వంటి విషవ్యాధుల నుండి రక్షించుకునేందుకు శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకుహొసూచించారు.


# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు



**–వలుమార్లు చెప్పిన వట్టించుకోని విద్యుత్ అధికారులు...**

**హాసన్ వర్తి జూలై 26(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హాసన్పర్తి మండలం సుధానపల్లి గ్రామం ఎస్సి కాలనిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది ఈ విషయం పై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలుపగ ఎలాంటి చర్యలు తీసుకోలేదు ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎస్సి కాలని ప్రజలు ప్రాణాలు అరచేతులో పట్టుకొని జీవనం సాగిస్తున్నారు ఈప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమస్య ను పట్టించుకోని ప్రమాదకరంగా మారిన స్టాంభాన్ని తీసి కొత్త స్తంభం వేసి ప్రజల ప్రాణాలు కాపాడవాల్సిందిగా ఎస్సి కాలని ప్రజలు,గ్రామస్తులుహొకోరుతున్నాము.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**చిన్న శంకరంపేట జూలై 26(మన వార్త ప్రతినిధి నరేందర్)**


భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండరాదని, గ్రామంలో ఎవరి ఇల్లు అయినా కూలిపోయే స్థితిలో ఉంటే గ్రామపంచాయతీకి గాని రెవెన్యూ సిబ్బంది గాని సమాచారం అందించాలని ఆయన తెలిపారు, గ్రామంలో చెరువులు కుంటలకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా చెరువులు కుంటలు తెగిపోయే పరిస్థితి ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, లేదా రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందిస్తే నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేసి వాటిని పునర్నిర్మాణం చేపించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు, అదేవిధంగా విద్యుత్ స్తంభాలు తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని తడిగా ఉన్న స్తంభాలను తాకకూడదని తడిచేతులతో విద్యుత్ తీగలను ముట్టుకోకూడదని ఆయన ఈ సందర్భంగా ప్రజలకుహొసూచించారు.

# సంఘటితమై హక్కులను సాధిద్దాం

**–మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్..**

**హనుమకొండ జూలై 26(మనవార్త ప్రతినిధి):** రిజర్వేషన్ డే సందర్భంగా తెలంగాణ బీసీ మహాసేన కన్వీనర్ క్రాంతి కుమార్, కో కన్వీనర్ వీరు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు.మొదట ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.బీసీ లకు కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ ని సాధించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కలిసికొట్లాడుదామని పిలుపునిచ్చారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ తరహా పోరాటం చేద్దామని,బీసీ ల రిజర్వేషన్ల సాధన కోసం కలిసి వచ్చే సంఘాలను,పార్టీలను కలుపుకొని పోరాడుదామని,బీసీ ల వాదాన్ని వ్యాప్తి చేదెల ఉద్యనిద్ధమని అన్నారు. అన్ని రంగాలకు చెందిన 42 మంది బీసీ ప్రముఖులతో రిజర్వేషన్ డే రోజున బీసీ ల 42 శాతం రిజర్వేషన్ కోసం దీక్ష చేయడం బీసీ ఉద్యమంలో ఒక మైలురాయి అని,బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని, దాని ఆవశ్యకతను బీసీ సమాజానికి వివరించి ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ నాయకుడు డాక్టర్ తిరుణహరి శేషు,రాచకొండ ప్రవీణ్, వల్లాల జగన్,శివ,వేణు గోపాల్ తదితరులుహొపాల్గొన్నారు.

# విద్య,వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం



**–కలెక్టర్ తో కలిసి ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి..**

**ఇల్లంతకుంట జూలై 26 (మన వార్త ప్రతినిధి):**

రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విద్య,వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.ఇల్లంతకుంట మండలంలోని రహింఖాన్‌పేట గ్రామంలో శనివారం తెలంగాణ మోడల్ స్కూల్ లో "ఆన్ అకాడమీ"ద్వారా ఆన్‌లైన్ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ,మౌలిక వసతుల కల్పన కోసం భారీగా నిధులు వెచ్చిస్తోందని తెలిపారు.ముఖ్యంగా మోడల్ స్కూళ్లలో ఆన్‌లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులు తమ అభ్యాసాన్ని మరింత ప్రభావవంతంగా కొనసాగించవచ్చన్నారు.తరగతుల పునఃప్రసార సౌకర్యం,సందేహ నివృత్తి అవకాశాలు విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు.సెలవుల్లో కూడా కొంత సమయం చదువులకు కేటాయించి,ప్రవేశ పరీక్షలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఎమ్మెల్యే స్వయంగా గణితం,తెలుగు,ఇంగ్లీష్,అకౌంట్స్ పాఠాలను బోధించి విద్యార్థులతో చర్చించారు.పలు ప్రశ్నలు వేసి,వారి సందేహాలను నివృత్తి చేశారు..ప్రత్యేక శిక్షణతో పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి %-% కలెక్టర్ సందీప్ కుమార్ ఝా:-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించామని తెలిపారు.దేశంలో ప్రఖ్యాతి గాంచిన ఉపాధ్యాయులు బోధన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి రోజు కనీసం రెండు గంటలపాటు తరగతులు వినిపించాలనీ,కాలిక్యులస్,ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎలక్ట్రో మ్యాగ్నెటిజం వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను బలంగా నేర్చుకోవాలని సూచించారు.విద్యార్థుల సందేహాలను వెంటనే నివృత్తి చేయడానికి వీలుగా పూర్తిస్థాయి మద్దతు ఉండనున్నట్లు హామీ ఇచ్చారు..కలెక్టర్‌కు మంత్రి పొన్నం అభినందన:-రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన ఆన్‌లైన్ తరగతుల ప్రత్యేక శిక్షణ పై రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఏ జిల్లాలో లేని విధంగా సిరిసిల్లలో శిక్షణ అందించడాన్ని ప్రశంసించారు..దివ్యాంగురాలికి ఆర్థిక చేయూత:-దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద డి.భాగ్యలక్ష్మి అనే మహిళకు రూ.50,000 రుణం మంజూరయ్యింది. ఈ చెక్కును ఆమెకు అందజేశారు.బ్యాంగిల్స్ %ఁ% కంగన్ హాల్ ప్రారంభించేందుకు ఈ ఆర్థిక చేయూత ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్,సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,తహసీల్దార్ ఎంపి ఫారుఖ్,ఎంపీడీఓ శశికళ,స్థానిక నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఊట్కూరి వెంకటరమణారెడ్డి,ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్,పసుల వెంకటి,పాశం రాజేందర్ రెడ్డి,ఆకుల సత్యం,బత్తిని నారాయణ,ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు తదితరులుహొపాల్గొన్నారు

# భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానం




**–బీసీ సంఘం జిల్లా నాయకులు జక్కుల పాల్గున..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్ ఏరియాలో గల కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నూతన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నుకోబడిన పసుపులేటి వీరబాబుని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు, ఆధ్వర్యంలో సభ అధ్యక్షులుగా కురిమెళ్ల శంకర్, భూపతి శ్రీనివాసరావు, కొప్పుల రమేష్, ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం జరిగినది, ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు జక్కుల పాల్గున మాట్లాడుతూ పార్టీలో 10 సంవత్సరాల పాటు నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన బీసీ బిడ్డ అయిన పసుపులేటి వీరబాబుని పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం భద్రాద్రి జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ, సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి పసుపులేటి వీరబాబు ని మల్లెల రామనాథం, మల్లెల ఉషారాణి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు , పితాని సత్యనారాయణ, మునిల,తాండ్ర వెంకటేశ్వర్లు,కోదాడ శ్రీనివాస్, రాజేశ్వరి, కొప్పుల రమేష్,కత్తి బాలకృష్ణ,జక్కుల పాల్గున, తదితర బహుజన బీసీ నాయకులు శాలువలు పూలమాల బొకేలతో పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించారు, అనంతరం పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీమతి రేణుక చౌదరి కు ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు ఇచ్చిన ఈ గ్రంథాలే చైర్మన్ పదవిని తూచా తప్పకుండా నిరుద్యోగులందరికీ ఉపయోగపడేలా సేవలు చేస్తానని ముఖ్యంగా బీసీలు చేస్తున్న పోరాటాల మూలంగా బీసీ బిడ్డనైన నాకు ఈ అవకాశం కలిగిందని ఎప్పటికీ మీ రుణం తీర్చుకోలేనిది మీ బీసీ పోరాటాల వల్లే పదవులు వస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరబాబు అభిమానులు వందలాది మంది పాల్గొని విజయవంతంహొచేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తాజా మాజీ ఎంపీపీ మాసుల



**చేగుంట జూలై 26 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట పట్టణానికి చెందిన రెడ్డి సింగ్ భార్య మున్ని బాయ్ మరణించిన విషయం తెలుసుకొని స్థానిక తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని, పేదలకు సేవ చేసేందుకు ముందు ఉంటానని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తో పాటు బాలచంద్రం, కృష్ణ, రవి, శ్రీను, ఆనంద్, తదితరులుహొపాల్గొన్నారు

# దేశ రక్షణలో యువత ముందుండాలి





**రామాయంపేట ఎస్సై బాల్ రాజు**

**రామాయంపేటజూలై 26(మన వార్త ప్రతినిధి నరేందర్)**

దేశ రక్షణలో యువత ముందుండాలని రామాయంపేట ఎస్సై బాలరాజు సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం యువకులు, ఆర్మీలో చేరాలని తెలిపారు. దేశ రక్షణ కోసం విరోచితంగా పోరాడి పాకిస్థాన్ కు ముచ్చమటలు పట్టించిన యుద్ధ వీరులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోరాటంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. దేశం కోసం ఎంతోమంది యువకులు సైన్యంలో చేరి దేశ సేవ కోసం పాటుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో షానిషా ఫౌండేషన్ చైర్మన్ శివ, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు భాస్కర్, సత్యం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులుహొపాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...



**–తోక సురేష్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు..**

**పెబ్బేరు.జూలై26 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. పెబ్బేరు పట్టణానికి చెందిన తోక సురేష్ (36) శనివారం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నివసిస్తున్న తోక సురేష్ కొత్త ఇంటి నిర్మాణ గోడలకు నీళ్లు పట్టి మోటార్ బందు చేసి క్రమంలో ప్రమాదవశాత్తు అరచేతులు కరెంటు వైర్ తగలడం వల్ల అక్కడే సంపు దగ్గర పడిపోవడం జరిగింది వెంటనే అతని కుటుంబ సభ్యులు 108కు కాల్ చేసి పిలిపించగా వారు వచ్చి పరీక్షించి సురేష్ మృతి చెందినట్లు చెప్పడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి భార్య తోక ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.తోక సురేష్ మృతితో కుటుంబంలో విషాదఛాయలుహొఅలుముకున్నాయి.

## ములుగు శ్రీలత రామనాథం దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ జూలై 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శనివారం ఇంటర్నేషనల్ వైస్ ఆఫ్ ఫెడరేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ అధ్యక్షురాలు ములుగు శ్రీలత రామనాథం దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు ఐ వి ఎఫ్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్హౌఉన్నారు

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి కి ఘన సన్మానం..



**ఇల్లంతకుంట, జూలై 26 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన శ్రీనివాస్ నాయక్ బదిలీపై మండలంలోని కేశన్నపల్లె గ్రామానికి వెళుతున్నారు. ఆయన సేవలు ప్రజలతో మమేకమై, నిష్టగా,క్రమశిక్షణతో,సమర్థంగా పనిచేస్తూ అందరితో సౌహార్ద సంబంధాలు కొనసాగిస్తూ,మంచి పేరు సంపాదించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామస్థులు ఆయనకు ఘనంగా వీడ్కోలు చెప్పి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెరుకు మల్లారెడ్డి,నూనగొండ కనకయ్య,గుంటి మహేష్,మూస మధు,ప్రవీణ్ తదితరులుహౌపాల్గొన్నారు.

## బీసీలను అవమానిస్తే మూల్యం చెల్లించాల్సిందే...




**-బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్...**

**దేవరకద్ర,జులై26(మన వార్త ప్రతినిధి)**
మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముందే వేదిక దగ్గర ఎంపీ డీకే అరుణరెడ్డి సమక్షంలో ఆమె వర్గీయులు బిజెపి రాష్ట్ర కోశాధికారి, బహుజన బిడ్డ శాంతి కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి అవమానించడాన్నీ బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో ఖండించాడు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ రెడ్డి వర్గాన్ని కొమ్ము కాస్తూ బీసీలను అవమానించే విధంగా ముందుకు పోవడాన్ని బీసీ సమాజ్ ఖండిస్తు ఇటువంటి రాజకీయాలు చేస్తూ ముందుకు వెళితే భవిష్యత్తులో బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత తో పాటు తగిన గుణపాఠం చెప్పిందుకు ఏకమవుతారని శ్రీనివాస సాగర్ అన్నారు. భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ గల రాష్ట్రీయ స్వయం సేవక్ లో ఉంటూ పాలమూరు మోడీగా,బీసీల పక్షపాతిగా ఉన్న శాంతి కుమార్ ను అవమానించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నాడు. బీసీ ల రాజ్యాధికారం కొరకు, బీసీ భావజాల వాప్తి బలంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకమవుతున్న బీసీలు ఎదగడం ఇష్టంలేని డీకే అరుణ రెడ్డి ఇటువంటి సంఘటనలు ప్రోత్సహించడం గో బ్యాక్ అని అనడం అగ్రవర్ణ ఆధిపత్య కులానికి నిదర్శనం అన్నారు. నడిగడ్డ తరహా రాజకీయాలు మహబూబ్ నగర్ లో చెల్లవని, ముందు ముందు ఇటువంటి సంఘటనలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో బీసీ ల ఆగ్రహానికి గురికావాల్సిందేనని శ్రీనివాస సాగర్హౌహెచ్చరించాడు.

## నందన్ గౌడ్ ను పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు



**గజ్వేల్ జూలై 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు నందన్ గౌడ్ సోదరుడు ఇటీవల అనారోగ్యంతో పరమపదించిన విషయం తెలుసుకొని శనివారం నందన్ గౌడ్ ను పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు, నందన్ గౌడ్ సోదరుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎంపీ రఘునందన్ రావు తో పాటు బిజెపి నాయకులు తదితరులుహౌపాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత




**వరంగల్ జూలై 26(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు,ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐహౌసుజాతహౌతెలిపారు.

## ప్రైమరీ లెవల్ కాంప్లెక్స్ మీటింగ్



**వాజేడు జులై 26 మనవార్త** వాజేడు మండలం నాగారం గ్రామంలోనీ కాంప్లెక్స్ లో ప్రైమరీ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి టీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయం ఏర్పాటు చేసి పిల్లల పఠన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని,నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని సూచించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఆధారిత బోధనా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఎచ్.ఎం. ఆనందరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఉపాధ్యాయులు వారి వృత్తి బోధన,నైపుణ్యాల అభివృద్ధికి ఈ శిక్షణ సహాయపడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొట్టెం సునీత,ఉండం రాంబాబు,పేరే జానకరావు,గొంది కౌసల్య ఇతర ఉపాధ్యాయులుహౌపాల్గొన్నారు.

## కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు:: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**గంభీరావుపేట. జూలై 26 మన వార్త ప్రతినిధి..**
ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీగంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులుహౌపాల్గొన్నారు.

## కాసుల కోసం ప్రాణాలతో చెలగాటం..?



**-19వ తేదీ సీసీ పుటేజీ మాయం...**
**-ముందస్తు అప్రమత్తతతో విచారణ...**

**పెబ్బేరు.జూలై26 (మన వార్త ప్రతినిధి)**
వైద్యులు చేసిన శస్త్ర చికిత్స వికటించి ఓ వ్యక్తి మృతి చెందారంటూ బంధువులు శుక్రవారం పెబ్బేరులోని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇట్టి విషయాన్ని తెలుసుకుని పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గల స్థానిక రాఘవేంద్ర ఆసుపత్రిలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అల్లే శ్రీనివాసులు బృందం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన కాటెపాగ రాజు వైద్యం వికటించి మృతి చెందిన సంఘటనపై ఆసుపత్రిని తనిఖీ చేసి విచారణ చేసారు. విచారణలో భాగంగా డాక్టర్ తంగెడంచు రాఘవేంద్ర రెడ్డిని పలు విషయాలపై ప్రశ్నించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న నర్సును కూడా ప్రశ్నించారు. ఇందుకు సమాధానంగా డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, 19వ తేదీ రోజు సదరు మృతుడు వచ్చాడని, మెడ బాగంలో చిన్న పాటి వేడి గుల్ల కావటంతో నీడిల్ తో గుచ్చి చీము తొలగించానని తెలిపారు. ఎటువంటి సర్జరీ చేయలేదని కావాలనే నాపై అభియోగాలు చేస్తున్నారని ఆరోపించారు. 19 తేదీ సీసీ పుటేజ్ పై అధికారి ప్రశ్నించగా సీసీ పుటేజీ చూయించారు. కానీ 19వతేదీ సీసీ పుటేజీ హార్డ్ డిస్క్ లో లేకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇట్టి విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పరిగణనలోకి తీసుకుంటానని తెలిపారుఅనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా సహాయ వైద్య అధికారి బి శ్రీనివాస్ ను విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని విచారణ జరిపి వాస్తవాలను పూర్తి స్థాయి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందిస్తామని తెలిపారు. అలాగే డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బండారు శ్రీనివాసులు పెంచికలపాడు గ్రామంలో మృతుడి నివాసానికి వెళ్లి మృతుడి ఇంటి దగ్గర పూర్తి వివరాలు సేకరించారు. రాఘవేంద్ర హాస్పిటల్ పై తగు చర్యలు తీసుకొని మీకు మీ కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,స్థానిక ఆసుపత్రి సిబ్బందిహౌపాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి...



**-బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపు...**

**లిరాయపోల్ జూలై 26(మనవార్త ప్రతినిధి**
బి. భూషణంగౌడ్లి రాయపోల్ మండలలో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశం బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గారు కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదన్నారు. గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. గ్రామ స్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదేనని, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోమన్నారు. భారత ప్రధాని మోదీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని, రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. బిజెపి కేంద్ర ప్రభుత్వమేనన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల,జిల్లా నాయకులు,శక్తికేంద్ర ఇంచార్జీలు,వివిధ మోర్చ అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల పోల్ మండల ప్రమారీ గోవింద్ రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు నీల స్వామి గణేష్ మాజీ అధ్యక్షులు వెంకట గౌడ్ రాజా గౌడ్ మాజీ వైస్ %వీరా% నర్సింలు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రం హరికృష్ణ గౌడ్,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జి కార్యకర్తలు మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు బిజెపి కార్యకర్తలుహౌపాల్గొన్నారు.

## గిరిజన యూనివర్సిటీ భూములను ఇతర వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదు



**-అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలి...**
**-అవసరమైతే న్యాయ పోరాటాలకు సిద్ధమవుతాం...**
**-ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య...**

**ములుగు జులై 26 మనవార్త**
గిరిజన విశ్వవిద్యాలయానికి సేకరించిన భూములను విశ్వవిద్యాలయానికి మాత్రమే ఉపయోగించుకోవాలని ఇతర వ్యాపార సముదాయాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదని అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములలో పెట్రోల్ బంకు లాంటి వ్యాపార సముదాయాలు నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం సేకరించిన భూముల విషయంలో చాలామంది దళిత,గిరిజన నిరుపేదలు కూడా తమకున్న భూములను ఇచ్చి ప్రభుత్వానికి సహకరించారని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో ఒక గొప్ప విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం కోసం ములుగు జిల్లాలోని ప్రతి ఒక్కరూ గర్వంగా భావించారని,ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి లభిస్తుందనే ఆశలు జిల్లా ప్రజల్లో ప్రబలంగా ఉన్నాయని ఆయన అన్నారు. యూనివర్సిటీ కోసం సేకరించిన భూములను విశ్వవిద్యాలయం కోసం కాకుండా ఇతర వ్యాపార సముదాయాలైన పెట్రోల్ బంకులు లాంటి నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయం పూర్తిస్థాయి రూపాంతరం చెందిన తర్వాత మిగులు భూములను ప్రభుత్వం అక్కడ పరిస్థితులు బట్టి ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఆలు లేదు చూలు లేదు అన్నట్లు పూర్తి నిర్మాణాలు కాకముందే వ్యాపార సముదాయాలకు కేటాయించడానికి ప్రయత్నాలు చేయడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో న్యాయపోరాటం కోసం అవసరం అయితే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది స్వార్థం కోసం విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములను ఎవరికి అప్పచెప్పవద్దని ఆయన అధికారులను వేడుకున్నారు. గిరిజన విశ్వవిద్యాలయ పనులు ఎంతవరకు జరిగాయో వాటికి సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేయాలని,ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సంబంధించిన అధికారులను కోరారు. ఈ విషయంలో గౌరవ ములుగు జిల్లా కలెక్టర్, యూనివర్సిటీ వీసీ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా నాయకులుహౌపాల్గొన్నారు.

# పిల్లలు పరిశుభ్రత పాటించాలి



**డా.ఎ. అప్పయ్య హనుమకొండ జిల్లా జూలై 26(మనవార్త ప్రతినిధి):**పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వారికి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. శనివారం ఉదయం ఆయన మడికొండ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటిస్కూల్ హెల్త్ క్యాంపు ను సందర్శించారు. విద్యార్థులకు వ్యాధులకు సంబంధించిన అలాగే పరిశుభ్రతకు సంబంధించిన అంశాలలో అవగాహన కలిగించినట్లయితే వారి ద్వారా ఆ సమాచారం వారి యొక్క కుటుంబ సభ్యులకు కూడా చేరుతుందని ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని అలాగే రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా విక్రయిస్తున్నటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం మడికొండ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సందర్శించి వారు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేయడం జరిగింది. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి తగిన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి డాక్టర్ ఓం ప్రకాష్,ఆరోగ్య సిబ్బందిహాపాల్గొన్నారు.

## హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు మున్సిపాలిటీ కార్మికుల ధర్నా..




**–జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పిలుపుమేరకు తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల కార్మికులు హైదరాబాద్ సిడిఎంఎ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ కార్మిక సంఘం (సిఐటియు)అధ్యక్షులు దొడ్డే.సంజీవ్ ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులకు వారి పనికి తగ్గట్టుగా వేతనం ఇవ్వాలని వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రతిరోజు దుర్గంధంతో పోరాడుతూ, తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా మున్సిపల్ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారని, పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యాలు బాగుంటాయని చెప్పే ప్రభుత్వాలు పరిసరాలు శుభ్రం చేసే కార్మికుల వేతనాలు పెంచడంలో మాత్రం నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న ప్రతి కార్మికుడికి పనికి తగ్గ వేతనం 26 వేలకు పెంచాలని వారు కోరారు. ఇందులో జమ్మికుంట మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు దొడ్డే సంజీవ్, కోశాధికారి దూడపాక నరేందర్, వైస్ ప్రెసిడెంట్ కొమల్ల రవి, కార్మికులు తిరుపతి, మొగిలి ,సంపత్, పద్మ, సరోజన, భాగ్యలక్ష్మి, అనంత, నరేష్, మహేష్, రఘుపతి, సుమన్, సురేష్ తదితరులుహాపాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో గేదె మృతి



**హసన్ పర్తి జూలై 26(మనవార్త ప్రతినిధి):**కరెంట్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాశబోయిన అయిలయ్య తనకున్న గేదెలను మేత కోసం శనివారం ఉదయం కోమటిపల్లి వైపు తీసుకెళ్లాడు. కోమటిపల్లి తండా సమీపంలోకి వెళ్లగా. గేదె మేత మేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న కరెంట్ తీగ గేదెకు తగలింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు షాక్ కు గురై గేదె అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో రూ. లక్ష మేర నష్టం వాటిల్లగా. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కాశబోయిన అయిలయ్యహావేడుకున్నారు.

# యుద్ధంలో ఆయుధాన్ని నేను..!



హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్–2' ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఎన్టీఆర్ హిందీలో నేరుగా నటించిన తొలిచిత్రమిదే కావడంతో ఆయన అభిమానులు కూడా ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలిచాయి. ఎన్టీఆర్, హృతిక్‌రోషన్ నువ్వానేనా అనే రీతిలో పోటాపోటీ నటనను కనబరిచారు. 'ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడతాను, నేను యుద్ధంలో ఆయుధాన్ని..చస్తా లేదా చంపుతా' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందించిన ఈ చిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేయనుంది.

# గ్రామాల్లో కేసీఆర్ కిట్లు అందజేత...



**ఇల్లంతకుంట జులై 26 (మన వార్తా ప్రతినిధి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు,ముస్కాన్ పేట గ్రామాలలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ శనివారం కెసిఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లాలో 5000 మంది తల్లులకు కేసిఆర్ కిట్లను గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కెసిఆర్ కిట్ల పంపిణీ లాంచనగా ప్రారంభం చేయడం జరిగింది ఆ తదుపరి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కెసిఆర్ కిట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావలు పెరిగాయని,శిశు మరణాలు గణనీయంగా తగ్గాయని అన్నారు. ఈ పథకాన్ని నిలిపివేయడంతో నిరుపేద తల్లులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కింద ఆడబిడ్డ పుడితే రూ. 13వేలు,మగ బిడ్డ పుడితే రూ. 12 వేలతో పాటు తల్లులు మరియు శిశువులకు అవసరమయ్యే వస్తువులు అందజేశారని వివరించారు. కెసిఆర్ దురదృష్టితో 2014 నుంచి కేసీఆర్ కిట్స్ స్కీంకు అంకురార్పణ చేసిన తర్వాత గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్లి ప్రసవాలు చేయించుకునేవారు అని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలలుగా కేసీఆర్ కిట్లను నిలిపివేసి నిరుపేదలకు ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కేటీఆర్ వారి చొరవను చూసి తెలంగాణ తల్లి బిడ్డలకు అందవలసిన కేసీఆర్ కిట్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి ఉద్యమ నాయకులు జక్కుల నాగరాజు,కెమ్మసారం తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్,మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్,పొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్,ముస్కాన్ పేట గ్రామశాఖ మాజీ అధ్యక్షులు గుర్రం తిరుపతి రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ రాగటి రమేష్,నాయకులు గుర్రం తిరుపతి రెడ్డి,సిద్ధం నరసయ్య,ఆకుల తిరుపతి,పట్నం స్వామి,పట్నం మహేందర్,బండారి మహేష్,గుంటి నాగరాజు,రోండ్ల కరుణాకర్ రెడ్డి,గుంటి శ్రీకాంత్ (తిరమల్)కోల రాజు,కుంభం శ్రీనివాస్,దయ్యాల మల్లేశం,దామెర కృష్ణకాంత్,ఏనుగుల నవీన్,మామిడి శంకర్,దుబాయ్ శీను,ఆకుల రాజు,ఇరుమల నరసయ్య, పోలే శివ,పోనవేణి గౌతమ్,లింగంపల్లి బాబు,శిరవేణి స్వామి యాదవ్,పున్నం భూమయ్య, అనిల్,రామకృష్ణ,గుంటీ మధు మరియు లబ్ధిదారులుహాపాల్గొన్నారు.

# ఈ హాట్ బ్యూటీ అందానికి ఎవరైనా పడిపోవాల్సిందే



ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా నందమూరి అభిమానులకు మంచి కిక్ ఇచ్చింది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దేవర సినిమాను రెండు భాగాలూ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ క్రమంలో దేవర 1 ను సెప్టెంబర్ 27న గ్రాండ్ గా విడుదల చేశారు. కాగా ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. దేవర సినిమాతో తారక్ నయా రికార్డ్ క్రియేట్ చేశాడు. ఇక దేవర సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వికపూర్ హీరోయిన్ గా నటించింది. అలాగే బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటించారు. దేవర ఘనవిజయం సాధించడంతో ప్రేక్షకులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇదిలా ఉంటే దేవర సినిమాలో నటీ నటుల్లో లతా విశ్వనాథ్ రెడ్డి ఒకరు. ఈ అమ్మడు దేవర సినిమాలో కనిపించింది కొంత సేపే అయినా కూడా చాలా మందికి ఫేవరెట్‌గా మారిపోయింది ఈ చిన్నది. చాలా సినిమాల్లో ఈ చిన్నది ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. కానీ దేవర సినిమాతో లతా విశ్వనాథ్ రెడ్డికి మంచి క్రేజ్ వచ్చింది. చాల ఏమండీ ఈ ముద్దుగుమ్మ కోసం గూగుల్ లో గాలించారు. లతా విశ్వనాథ్ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ ఫొటోలతో నెటిజన్స్ ను కవ్విస్తుంది. తాజాగా ఈ చిన్నది ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తన ఫేవరెట్ హీరో అని తెలిపింది. దేవర సినిమాలో నటించడం అదృష్టం అని తెలిపిన ఈ అమ్మడు ఎన్టీఆర్ తో సీన్స్ లేకవడం బాధగా అనిపించింది అని తెలిపింది. ఎన్టీఆర్ సరసన హీరోయిన్ గా నటించాలని కోరుకుంటున్నానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ అలాగే.. కాంతారా హీరో రిషబ్ శెట్టి సరసన రొమాన్స్ చేయాలని తన మనసులోని మాట బయట పెట్టింది. ప్రస్తుతం వరుస అవకాశాలు వస్తున్నాయని తెలిపింది. సినిమాలలో, వెబ్ సిరీస్ లలో అవకాశాలు వస్తున్నాయని, అలాగే లీడ్ రోల్స్ కూడా వస్తున్నాయని..లీడ్ రోల్స్, సైడ్ హీరోయిన్, స్పెషల్ సాంగ్స్ ఛాన్స్ లు వస్తున్నాయని.. ఎలాంటి రోల్స్ అయినా సరే తాను సిద్ధం అంటుంది ఈ భామ. ఎక్స్పోజింగ్ పాత్రలో నటించడం కాస్త ఇబ్బందిగా ఉన్న.. తనకు నటన వచ్చు కాబట్టి ఈజీనే అని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com

## అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**జూలై 26 మన వార్త ప్రతినిధి**
తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అకాల వర్షాలనుదృష్టిలోఉంచుకొని,తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రజలు తక్కువ ప్రాంతాల నుంచి పర్యవేక్షణలో ఉండి,ఎలాంటి విపత్తులు ఎదురైతే అధికారులు లేదా స్థానిక నాయకులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజల రక్షణకే ప్రాధాన్యం.ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.లిప్రజలకు సూచనలుఅత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.నీటిలో ఉండేవంతెనలు,కట్టలు దాటవద్దు.జలపాతాలు,వాగులు,నదులు, చెరువులకు వెళ్లవద్దుఎలక్ట్రిక్ పోల్‌లు,వైర్లనుతాకవద్దు.బట్టలు అరేసే ఇనుప వైర్లను తాకవద్దు.పురాతన భవనాలకు దగ్గరగా ఉండవద్దు.చేపలవేటకువెళ్ళవద్దు.తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకశ్రద్ధవహించాలి.అందరూ అప్రమత్తంగా ఉండాలనిహొఆయనహొకోరారు.

## కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్



**హనుమకొండ జిల్లా జూలై 26(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం సందర్శించారు. విద్యాలయంలోని స్టోర్ రూమ్ లోని నిత్యావసరాలను పరిశీలించారు. డైనింగ్ హాలులో విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు.మెనూ ప్రకారం విద్యార్థినులకు ఆహార పదార్థాలను అందించాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, తదితరులుహొపాల్గొన్నారు.

## అక్షర స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



**తలకొండపల్లి.జులై 26 మన వార్త ప్రతినిధి**
విద్యార్థిని చితకబాదిన అక్షర స్కూల్ టీచర్రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో అక్షర స్కూల్ విద్యార్థిని చితకబాదిన టీచర్, సాయంత్రం ఇంటికి రాగానే విద్యార్థి తన తల్లిదండ్రులతో ఏడుస్తూ దెబ్బలు చూపించగా ఏళ్ల అచ్చులు కనిపించడంతో అక్షర స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులు కొట్టిన దెబ్బలని చూపించగా మేము కొట్టలేదని బుకా ఇచ్చారు. విద్యార్థులు చదువుకోవడానికి వేల రూపాయలు ఖర్చు చేసి చదివిస్తుండగా కొందరు టీచర్స్ విద్యార్థుల పట్ల ఎందుకు ఇంత కూరగా వివరిస్తున్నారు అని తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే అక్షర స్కూల్ యజమాన్యం పై చర్యలు చేపట్టి తగిన న్యాయం విద్యార్థికి జరగాలని తల్లిదండ్రులుకోరుకుంటున్నారు.ఇలా విద్యార్థిని కొట్టకూడదనితల్లిదండ్రులుకోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు




**జమ్మికుంట, జులై 26( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలనిజమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ కి ఫిర్యాదు చేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి , సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు కౌశిక్ రెడ్డి పేపర్లలో టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్న ఈ రాష్ట్రంలో పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు అని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకుతున్నాడని, ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సులు ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి పైన, మంత్రుల పైన కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే నియోజకవర్గంలో తిరగనియ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి, శ్రీపతి నరేష్ ,పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, కుతాడి రాజన్న,రవి కంటి రాజు, సీనియర్ నాయకులు ముద్దమల్ల రవి, మండ అశోక్, ఆడెపు కిరణ్, పాతకాల అనిల్, లింగారావు, ఎండి సలీం, పిడుగు భాగ్య లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, కమలాకర్, సుధాకర్, కోరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, దొగ్గల భాస్కర్, అశోక్, శంకర్, శ్రీనివాస్ తదితరులుహొపాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బస్టాండ్ ఉన్నా లేనట్లే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారింది, మండల కేంద్రంలో బస్టాండ్ ఉన్న లేని పరిస్థితి గానే మిగిలిపోతుంది, ఇటీవలే అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు విధాన ఏర్పాట్లు బస్టాండ్ దిగువ భాగమై నేలమట్టం అయిపోతున్న పరిస్థితి ములకలపల్లి మండలంలో చర్చిని అంశంగా మారింది, కనీసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కానీ స్థానిక ప్రజాప్రజానికం కానీ దృష్టి పెట్టకపోవడం పెద్ద ప్రలోభానికి దారి తీస్తుందని మండల కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి, సుమారు 20 పంచాయితీలు 107 గ్రామాలకు మండల కేంద్రమైన ములకలపల్లిలో బస్టాండ్ అనేది ఉన్న ఫలితం లేక లేకపోవడం పై చేసేదేమీ లేక రోడ్లపైనే నిరీక్షణ చేసి ప్రయాణం సాగిస్తున్నారు, మునుముందు తరానికి మొలకలపల్లిలో బస్టాండు అనేది ఉంటదా కనుమరుగైపోతదా అన్న విషయం మండల ప్రజల్లో ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది, వీటంతటికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కారణమా, అభివృద్ధి భాగంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అన్న విషయంపై పలు ప్రశ్నలు మండల ప్రజలకు చిక్కుముడిగానే ఉండిపోయాయి, అభివృద్ధి బాట ఎప్పుడో గాని ప్రస్తుతం ములకలపల్లి బస్టాండ్ ఉన్న సగభాగమే చెరువుల తలపిస్తూ కొంత భాగం నేలమట్టం అయిపోతుంటే మండల పరిధిలో గ్రామాల ప్రజల కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయి, సంబంధిత అధికారులు స్పందన తీసుకొని స్థానిక శాసనసభ్యులు చొరవ తోటి ప్రదేశం మార్చి, లేకుంటే అదే ప్రదేశంలో బహిరంగంగా నూతనంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలుహొకోరుతున్నారు

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 ఆర్థిక సాయం కడ్తాల్



**జూలై 26 మన వార్త ప్రతినిధి**
కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమౌని రాములయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి రాములయ్య కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యాదయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, చలంపల్లి గ్రామ యువ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ చల్లంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులు శివ యాదవ్ శ్రీశైలం యాదవ్ సాయిలు ప్రభాకర్ రామకృష్ణ నవీన్ శ్రీశైలం కాళిదాసు శివ నాయకులు తదితరులుహొపాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి



**-ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా 26 (మనవార్త ప్రతినిధి)**
కొత్తగూడెం జూలై 26( ):ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్ని శాఖల అధికారులు తదితరులుహొపాల్గొన్నారు.

## కమలాపూర్ మండల కేంద్రంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కమలాపూర్ జులై 26 (మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పట్ల హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసత్యపు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను గాడిదపై ఊరేగించి దగ్ధం చేసారు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాకకపోతే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించనైనది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు ఇట్టి కార్యక్రమంలోహొపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచి సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి



**జులై 26 మన వార్త ప్రతినిధి**రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బంగారు గడ్డ జానయ్య గత వారం రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. మృతుడు జానయ్య దశదినము కర్మ సందర్భంగా వెంకట్రావుపేట కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. జానయ్య మృతి విషయం మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘురాములు ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలు, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఉప సర్పంచ్లు సురేందర్, మొక్తాల రవి, మాజీ వార్డు సభ్యులు కంఠం లచ్చయ్య, బోడ వెంకటయ్య, నాయకులు ఇమ్మిడి రాములు, అవంచ వెంకట్ రెడ్డి, కంఠం సుధాకర్, బోడో హుస్సేన్, తోట జంగయ్య, తోట యాదయ్య, మోకరాల సత్యనారాయణ గౌడ్, ప్రకాష్ గౌడ్, కంఠం ప్రశాంత్, మిన్నాళ్ల మహేష్, బొచ్చు రాములు, బంగారుగడ్డ వెంకయ్య, సత్యం, తదితరులుహొపాల్గొన్నారు.

## గజ్వేల్ ఆర్డిఓ ను కలిసిన గజ్వేల్ సిఐ



**గజ్వేల్ జూలై 26, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
నూతన బాధ్యతలు చేపట్టిన గజ్వేల్ సీఐ రవికుమార్ శనివారం గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రధానత్య ఇవ్వనున్నట్లుహొస్పష్టంహొచేశారు

## ప్రయాణికుల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్ నిర్మించండి..




**–బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్..**

**ఇల్లంతకుంట జూలై 26 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో నూతనంగా సులభ్ కాంప్లెక్స్ భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల అధ్యక్షుడు అమర్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.మాట్లాడుతూ,బస్టాండ్ పరిసరాల్లో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల మహిళలు,ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి లోనవుతున్నారని అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని,ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అమర్ పేర్కొన్నారు.దీనిపై ప్రభుత్వం అధికారులు త్వరగా చొరవ తీసుకొని సులబ్ కాంప్లెక్స్ భవనానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలనిహొకోరారు.

## సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోండి





**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 26, మనవార్త.**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఏసిపి చక్రపాణి, ఎస్ ఎచ్ ఓ ఇంచార్జీ రామలింగారెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఫిర్యాదు చేసిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్, చిల్కనర్ డివిజన్ అధ్యక్షులు నవకాంత్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, జావీద్, బాబీ,సాయి,సుమిత్,రఘు, సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులుహొపాల్గొన్నారు.

## మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డును అందుకున్న డా. నరేష్ కుమార్ గజ్జల






**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 26, మనవార్త.**
హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ లో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు.నిష్పక్షపాతమైన,నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టీఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్, ఓఎన్ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగాహొకొనసాగింది.